సోమవారం
MONDAY
7.4.2025

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పేజీలు: 12+4
Pages: 12+4


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

హైదరాబాద్ HYDERABAD | సంపుటి (Volume): 14 | సంచిక (Issue): 302

వెల (Price) రూ.6.50

సోమవారం, సూర్యోదయం: 6-06, సూర్యాస్తమయం: 6-30. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసంశుక్ల పక్షం తిథి: దశమి రాత్రి 8-00 వరకు. నక్షత్రం: పుష్యమి ఉదయం 6-25 వరకు, తదుపరి ఆశ్లేష. వర్జ్యం: రాత్రి 7-55 నుంచి రాత్రి 9-37 వరకు. రాహుకాలం: ఉదయం 7-39 నుంచి ఉదయం 9-12 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-43 నుంచి పగలు 1-32 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-11 నుంచి సాయంత్రం 4-01 వరకు. అమృతకాలం: లేదు.




# పోలీస్ పాలన

నిలదీస్తే కేసులు,
నిరసిస్తే అరెస్టులు!



# కేసుల పీడన

## ఎదురొడ్డి పోరాడుతున్న బీఆర్‌ఎస్ సైనికులు!

- అసహనంతో ఊగిపోతున్న రేవంత్ సర్కార్.. రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ!
- ఫ్లెక్సీ పెట్టినా కేసు!.. క్షీరాభిషేకం చేసినా కేసు!.. కేసులేందని నిలదీసినా కేసు!
- ఇందిరమ్మ రాజ్యం అంటూ అణచివేత పర్వం.. అన్ని రంగాలపైనా తీవ్ర నిర్బంధం
- బీఆర్‌ఎస్‌పై ఊరూరా ఉక్కుపాదం.. పోలీసుల్ని ఉసిగొల్పి శ్రేణులకు వేధింపులు
- కేటీఆర్ సహా నేతలపై కేసుల దాడి.. మీడియాకు, సోషల్ మీడియాకూ బేడీలు!
- సర్కారు వైఫల్యాలను ఎండగట్టి.. ప్రజాకోర్టులో నిలబెడుతున్న గులాబీ నేతలు
- లగచర్ల లడాయి.. మూసీ విధ్వంసం.. హెచ్‌సీయూ.. అన్నింటా అదే ప్రతిఘటన

అడుగు తీసి అడుగేస్తే కేసు! నోరు తెరిస్తే కేసు.. నిరసన తెలిపితే కేసు! ప్రజల తరఫున నిలబడితే కేసు! పాలనావైఫల్యాలు ఎండగడితే కేసు!.. పరామర్శకు పోయినా కేసు!.. కండ్లముందు ఇండ్లు కోల్పోయి కడుపుమండి తిట్టిన వారి మీదా కేసు!.. ఆ వీడియోలు పోస్టు చేసిన మీడియాపైనా కేసు! సోషల్ మీడియాలో ప్రజాసమస్యలు ప్రస్తావిస్తే కేసు! సీఎంను విమర్శిస్తే కేసు.. సీఎం పేరు మరిచిపోయినా కేసు! ఒక్కో రంగాన్ని టార్గెట్ చేసి, కక్షగట్టి అందులోని ప్రముఖుల మీదా కేసు! అక్రమ కేసులపై ఆందోళన చేస్తే దానిపైనా కేసు! మాట తప్పిన కాంగ్రెస్ నాయకుల ఫ్లెక్సీలను ఫినాయిల్‌తో కడిగినా కేసే! కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసినా కేసే! ఎందుకు పెట్టారో, ఏ సెక్షన్లు వర్తిస్తాయో అనవసరం. ప్రభుత్వం పెట్టమంటున్నది. పోలీసులు పాటిస్తున్నరు. అంతే!

దేశమంతా అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతుంటే.. రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతున్నది. పోలీసుల ద్వారా ప్రభుత్వం దాదాపు యుద్ధం చేసినట్టుగా అణచివేతను అమలు పరుస్తున్నది. పెరుగుతున్న వ్యతిరేకతను, ప్రజల అసహనాన్ని కేసులతో కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నది. 15 నెలల పాలనలో అటు ఆశా వర్కర్ల నుంచి నిరుద్యోగుల వరకు.. విద్యార్థుల నుంచి మాజీ సర్పంచుల దాక.. లాఠీ దెబ్బలు తినని వారెవరైనా ఉన్నరా? మీడియా ప్రతినిధుల నుంచి సోషల్ మీడియా కార్యకర్తల వరకు కేసులు రుచిచూడని వారెవరైనా మిగిలారా?

పదహారు నెలల పాలనలో రాష్ట్రమంతా తీవ్ర నిర్బంధం అమలవుతున్నది. అన్ని వర్గాలపై అణచివేత పెరిగింది. ప్రభుత్వాన్ని ఎవరు ప్రశ్నించినా కేసులు నిత్యకృత్యం అయ్యాయి. ప్రభుత్వ పెద్దల్లో పెరుగుతున్న అసహనానికి పెరుగుతున్న కేసుల సంఖ్యే ఉదాహరణగా నిలుస్తున్నది. స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి ఇప్పటిదాక ఇంత తక్కువ కాలంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ మీద ఇన్ని కేసులు పెట్టిన సర్కారు దేశ చరిత్రలో లేదు. ఇన్ని సెక్షన్ల కింద కేసులు ఎదుర్కొంటున్న పార్టీ బీఆర్‌ఎస్ కాకుండా మరొకటి లేదు. అయినా దగా పడిన ప్రతివర్గం తరఫునా గులాబీ సేన గొంతెత్తుతూనే ఉన్నది. నిరంకుశానికి ఎదురొడ్డి గర్జిస్తూనే ఉన్నది. మూసీ విధ్వంసాలైనా.. లగచర్ల లడాయి అయినా.. సెంట్రల్ వర్సిటీ భూ పందేరమైనా ఢీ అంటే ఢీ అంటూ బరిగీసి నిలబడుతున్నది బీఆర్‌ఎస్ ఒక్కటే! సర్కారు వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ, అణచివేతల ప్రభుత్వాన్ని ప్రజాకోర్టులో నిలబెడుతున్నది గులాబీ జెండానే! నిర్బంధాలెన్ని ఎదురైనా నిలదీసి పోరాడుతున్నది బీఆర్‌ఎస్ దండు ఒక్కటే! కేసులు, హత్యలు, దాడులు, దౌర్జన్యాలు, దారుణాలకు వెరవకుండా ముందుకు సాగుతున్నది కేసీఆర్ సైనికులే!! › వివరాలు 4,5 పేజీలలో

# రజతోత్సవ సభపై సర్కారు పన్నాగం

- బీఆర్‌ఎస్ వేడుకను అడ్డుకునే కుతంత్రం
- నెల పాటు ర్యాలీలు, సభలపై నిషేధం
- ఏప్రిల్ 6 నుంచి మే 5 వరకు అమలు
- వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు
- కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్



వరంగల్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): బీఆర్‌ఎస్ 25 ఏండ్ల ప్రస్థానాన్ని అద్భుతంగా ఆవిష్కరించే మహత్తర ఘట్టంపై కాంగ్రెస్ ప్రభుత్వం కుయుక్తులకు తెరలేపింది. ఏప్రిల్ 27న జరగనున్న బీఆర్‌ఎస్ రజతోత్సవ మహాసభను అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు తీవ్రతరం చేసింది. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో లక్షలాది మందితో నిర్వహించతలపెట్టిన రజతోత్సవ మహాసభ నిర్వహణకు ఏర్పాట్లు మొదలయ్యాయి. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాలతో గులాబీ పార్టీ నాయకులు, శ్రేణులు మహాసభ విజయవంతం కోసం సిద్ధమవుతున్నారు. మహాసభ నిర్వహణ అనుమతుల కోసం బీఆర్‌ఎస్ బాధ్యులు అధికారులకు దరఖాస్తు కూడా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారుపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత నెలకొన్న నేపథ్యంలో బీఆర్‌ఎస్ రజతోత్సవ మహాసభకు ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు, కేసీఆర్ అభిమానులు, తెలంగాణవాదులు లక్షలాదిగా తరలిస్తారని నిఘా వర్గాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు అందుతున్నాయి. దీంతో మహాసభను అడ్డుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక రకాలుగా పన్నాగాలు పన్నుతున్నది. అధికారం అండతో ఇప్పుడు నేరుగా చర్యలు చేపట్టింది. రజతోత్సవ మహాసభ జరగనున్న వరంగల్ పోలీస్ కమిషరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్-30 అమలులోకి తెచ్చింది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నెల రోజులపాటు ర్యాలీలు, సభలు, ఊరేగింపులను నిషేధిస్తున్నట్టు వరంగల్ సీపీ శనివారం రాత్రి ఉత్తర్వులు ఇచ్చారు. ఆదివారం నుంచి నెల రోజులపాటు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ సభ నిర్వహణ సమయంలోనే › 2వ పేజీలో

## • 'హ్యాండ్సాఫ్' ట్రంప్!




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రభుత్వ సలహాదారు ఎలాన్ మస్క్ విధానాలకు వ్యతిరేకంగా అమెరికన్లు గర్జించారు. 'హ్యాండ్సాఫ్' పేరుతో పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగారు. దేశవ్యాప్తంగా దాదాపు 1400 చోట్ల భారీ నిరసన ప్రదర్శనలు చేపట్టారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన మూడు నెలల్లోనే ట్రంప్ తన వివాదాస్పద నిర్ణయాలతో అనేక వర్గాలను ఆందోళనకు గురిచేశారు.

# అప్పుల ప్రధాని మోదీ!

- ఆయన హయాంలోనే ఎక్కువగా రుణగ్రస్థమైన భారత్
- 11 ఏండ్ల వ్యవధిలో ఏకంగా రూ. 130 లక్షల కోట్ల రుణాలు
- మొత్తంగా రూ. 185 లక్షల కోట్లకు చేరిన కేంద్ర ప్రభుత్వ అప్పు
- జీడీపీలో రుణం వాటా 57%.. ఒక్కో నెత్తిపై 1.27 లక్షల అప్పు

గణాంకాలతో సహా కుండబద్దలు కొట్టిన ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్'







(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): మీ నెత్తిపై రూ. 1.27 లక్షల అప్పు ఉంది. ఆశ్చర్యపోతున్నారా? ఎవరికీ బకాయి పడకుండానే అంత పెద్దమొత్తంలో అప్పు ఉండడమేంటని అనుకొంటున్నారా? అవును.. కేంద్రప్రభుత్వం ఇప్పటివరకూ రూ. 185.27 లక్షల కోట్ల అప్పులు చేసింది. దేశ జనాభా 145 కోట్లుగా తీసుకొంటే.. సెకనుకు ముందు పుట్టిన పసిగుడ్డు నుంచి పండు ముసలి వరకూ ప్రతీఒక్కరిపై రూ. 1.27 లక్షల అప్పు ఉన్నది. మరో విషయమేంటంటే, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ ప్రధానమంత్రి కూడా చేయనంత అప్పు పీఎం మోదీ చేశారు. 11 ఏండ్ల వ్యవధిలోనే రూ. 130 లక్షల కోట్ల రుణాలు తీసుకొన్నారు. సాంకేతిక రంగంలో సంచలనం సృష్టిస్తున్న ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్' › 3వ పేజీలో

## సమ్మెకు సమాయత్తం

ఏడు ఆర్టీసీ కార్మిక సంఘాల సమాలోచన › 3

సమ్మె తేదీపై నేడు ప్రకటన!

## సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబీ



కేరళ మాజీ మంత్రికి సారథ్య బాధ్యతలు › 7

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
Vencobb CHICKEN
Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 58 | 100 | 177 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 122 | 201 |

Conditions Apply
Issued in the interest of consumers

# కంచ గచ్చిబౌలిని కాపాడుకుందాం!



- అప్పటి వరకూ పోరాటం ఆపేది లేదు
- భవిష్యత్తు తరాల కోసం విద్యార్థులు చేస్తున్న ఉద్యమంపై సర్కారు అభాండాలు
- హెచ్‌సీయూ తరలింపు, ఎకో పార్క్ కుట్రలను సంఘటితంగా తిప్పికొడదాం
- విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులకు ప్రజలకు కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): 'కంచ గచ్చిబౌలి భూములను శాశ్వతంగా కాపాడుకుందాం. అప్పటిదాకా పోరాటం ఆపొద్దు' అంటూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విద్యార్థులు, పర్యావరణవేత్తలకు పిలుపునిచ్చారు. సంఘటిత పోరాటంతో హెచ్‌సీయూ తరలింపు, ఎకో పార్క్ ఏర్పాటు కుట్రలను తిప్పికొడదామని ఉద్బోధించారు. భవిష్యత్తు తరాల కోసం హెచ్‌సీయూ విద్యార్థులు చేసిన అద్భుత పోరాటంపై కాంగ్రెస్ సర్కారు అభాండాలు వేస్తూ, బెదిరింపులకు దిగుతున్న తరుణంలో ఆదివారం విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులు, ప్రజలకు కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ఉదాత్త లక్ష్యాలతో, నిస్వార్థంగా చేసే ఉద్యమాలు ఎప్పుడూ విజయం › 2వ పేజీలో

## కనిపిస్తున్నదంతా ఏఐ కాదు

- చెట్లు, నెమళ్లు, జింకలు, ఇతర జీవులు ఉన్నప్పుడు జాగ్రత్తగా ఉండాల్సింది
- జనం మీదికి పంపినట్టు విద్యార్థుల మీదికి పోలీసులను పంపారు
- సీఎంకు మీనాక్షి నటరాజన్ మందలింపు › 2



# ఆ అడవిపై అయోమయం

## మంత్రిదో మాట.. కలెక్టర్‌ది మరో మాట!

- దేవునూరు అడవికి జూపార్క్ తరలింపు
- ఇటీవల మంత్రి కొండా సురేఖ ప్రకటన
- ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చేలా కలెక్టర్ ఆదేశాలు
- అటవీశాఖ అడ్డుకుంటున్నా దక్కని ఫలితం

వరంగల్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): చారిత్రక నగరమైన వరంగల్‌కు సమీపంలోని దేవునూర్ ఇనుపరాతి గుట్టల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి అయోమయంగా ఉన్నది. దట్టమైన అటవీ ప్రాంతాన్ని రక్షించేందుకు, మరింత అభివృద్ధి చేసేందుకు గత ప్రభుత్వం నుంచి అటవీ శాఖ అధికారులు ప్రయత్నిస్తుండగా, అదే ప్రాంతంలో ప్రైవేటు వ్యక్తులకు కలెక్టర్, ఇతర రెవెన్యూ అధికారులు కొత్తగా భూకేటాయింపులు చేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వరంగల్ నగరంలో అటవీశాఖ ఆధ్వర్యంలో రీజినల్ జూపార్కు ఉన్నది. పెద్ద పులులతోపాటు చాలా › 2వ పేజీలో

## దేవునూరు కబ్జాకు కడియం యత్నం

- కూతురు కావ్య, అల్లుడితో కలిసి కుట్ర
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి › 2
- బీఆర్‌ఎస్ పక్షాన న్యాయపోరాటం చేస్తాం
- మాజీ ఉప ముఖ్యమంత్రి టీ రాజయ్య

> ఎమ్మెల్యే అయ్యాక కడియం శ్రీహరి, ఆయన బిడ్డ, అల్లుడు తమ బినామీల పేరిట రెండు వేల ఎకరాల దేవునూరు అటవీ భూమిని అక్రమంగా దోచుకునేందుకు యత్నిస్తున్నారు.
> - మాజీ ఉపముఖ్యమంత్రి రాజయ్య

# జనరల్ ఎస్సేలో టాపర్‌ను దాటేసి!

## నాన్ తెలుగు మీడియం అభ్యర్థికి 97.5 మార్కులు

గ్రూప్-1 లీలలు ఇంతింత కాదయా!

- టాపర్‌కు వచ్చింది కేవలం 65.5 మార్కులే
- పేపర్ల మూల్యాంకనంలో మరో విచిత్రం
- తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం
- వెలుగుచూస్తున్న గ్రూప్-1 మెయిన్స్ లోపాలు

హైదరాబాద్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): టీజీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ మూల్యాంకనంలో ఒక్కొక్కటి చొప్పున లోపాలు వెలుగు చూస్తున్నాయి. జనరల్ ఎస్సే పేపర్‌లో టాపర్‌కు మించి ఓ అభ్యర్థికి మార్కులు వేసిన గుట్టు తాజాగా బయటపడింది. ఆ అభ్యర్థి కూడా తెలుగు మీడియం అభ్యర్థి కాకపోవడం గమనార్హం. గ్రూప్-1లో జనరల్ ఎస్సే పేపర్‌లో మూడు సెక్షన్లలో ఆరు ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో ప్రశ్నకు 50 మార్కులు ఉంటాయి. అభ్యర్థులు మాత్రం మూడు ప్రశ్నలకే సమాధానాలు రాయాలి. ఒక్కో ప్రశ్నకు సమాధానం రాసేందుకే గంట పడుతుంది. సివిల్స్ రాసిన వారు కూడా ఈ పేపర్ అంటేనే టెన్షన్ పడతారు. ఈ పేపర్‌లో ఎక్కువలో ఎక్కువగా 60 మార్కులు దాటడమే గగనం. అలాంటి పేపర్‌లో నాన్ › 3వ పేజీలో

## 'స్క్రీనింగ్ టెస్టుకు' మంగళం!

- ఎట్టకేలకు అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి దొడ్డిదారిలో జీవో
- అకడమిక్ రికార్డు, స్కిల్స్, ఇంటర్వ్యూ ఆధారంగా నియామకం
- ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ల భర్తీ ఊసెత్తని సర్కారు › 9
- ప్రభుత్వ తీరుపై మండిపడుతున్న విద్యార్థి సంఘాలు